క్లుప్తంగా

క్రమశిక్షణ చర్యలు తీసుకోండి



పమిడిముక్కల: ఫత్తేలంక మసీదు మాన్యం భూములను రెవెన్యూ రికార్డుల్లో రైతుల పేర్లతో నమోదు చేసిన వీఆర్వోలు, సర్వేయర్లు, తహసీల్దార్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ కోరారు. ఫత్తేలంకలో మంగళవారం జరిగిన రీసర్వే గ్రామసభలో రీసర్వే డీటీ యేసుపాదం, తహసీల్దార్ నవీన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసి, సమస్యను వివరించారు. రెవెన్యూ, సర్వే అధికారులు అవినీతికి పాల్పడి రైతుల పేర్లు నమోదు చేసి, పట్టాదారు పుస్తకాలు మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



మొవ్వ: స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో 92మంది విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన దుప్పట్లను మంగళవారం హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఏ శామ్యూల్ పంపిణీ చేశారు. అదేవిధంగా ఆ హాస్టల్ వాచ్‌మన్ ఏ గోవర్ధనరావు సోదరుడు పి.దినేష్ విద్యార్థుల సౌకర్యార్థం ఏడు ఫ్యాన్లు, నాలుగు కుర్చీలను వితరణగా అందజేశారు. హాస్టల్ వర్కర్లు పెదపూడి కిషోర్, మోహనరావు పాల్గొన్నారు.

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామికి మంగళవారం అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి పుట్టలో పాలుపోసి పూజలు చేశారు.

చేతిపంపు ఏర్పాటు



ముదినేపల్లి రూరల్: స్థానిక మసీదు బజారులోని పోలరాజు కాలువగట్టుపై చేతిపంపును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈగట్టుపై గుడిసెల్లో నివసిస్తున్న పేదలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిని గుర్తించిన మండల కో–ఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాభక్షు, ముస్లిం సోదరులు అఫీసాబ్, షేక్ బాషా, షేక్ ముజీబ్, నాని సొంత నిధులతో చేతి పంపును ఏర్పాటు చేశారు.

బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తే లైసెన్స్ రద్దు



కైకలూరు: బెల్టు దుకాణాలకు మద్యం సరఫరా చేసినట్లు నిర్ధారణ అయితే ఆయా మద్యం దుకాణాల లైసెన్స్ రద్దు చేస్తామని ఏలూరు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఉప కమిషనర్ కె.నాగప్రభుకుమార్ హెచ్చరించారు. కైకలూరు ఎక్సైజ్ కార్యాలయంలో రికార్డులను మంగళవారం ఆయన పరిశీలించారు. నియోజకవర్గం నాలుగు మండలాల్లో కేసులు వివరాలు సీఐ రమేష్ నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదే పదే బెల్టు దుకాణాలను నిర్వహించే వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామన్నారు.

మురుగుపోయే మార్గమేదీ?

గుడివాడ పట్టణంలోని ప్రధాన డ్రెయిన్లను వ్యాపారులు, గృహ యజమానులు శ్లాబులతో నింపేశారు. కాంక్రీట్ వేసి మరీ ర్యాంపులు బిగించేశారు. నిత్యం మురుగునీటి పారుదలను పర్యవేక్షించాల్సిన పారిశుద్ధ్య కార్మికులు, శానిటరీ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

- డ్రెయినేజీలపై శ్లాబులు, అక్రమ నిర్మాణాలు
- వర్షంవస్తే నీరంతా రోడ్లపైనే





కాంక్రీట్‌తో కప్పేసిన డ్రెయిన్ (ఇన్‌సెట్) డ్రెయిన్లు మూసివేయడంతో రోడ్డుపైనే మురుగునీరు

గుడివాడ టౌన్: పట్టణంలోని ప్రధాన డ్రెయిన్లు కలిగిన ఏలూరు రోడ్, మెయిన్‌రోడ్, బంటుమిల్లి రోడ్, బస్టాండ్ రోడ్‌లో సిల్టు తొలగించడం నామమాత్రంగానే కొనసాగుతుంది. దీనికి కారణం షాపుల ముందు పూర్తిగా ర్యాంపులతో పూడ్చివేయడమే. మున్సిపల్ అధికారులు కంటి తుడుపు కార్యక్రమంగా ఏడాదికి ఒకసారి ప్రధాన డ్రెయిన్లలో సిల్టు తొలగింపు కార్యక్రమం చేపడుతున్నారు. ఇందుకోసం రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు.

మున్సిపల్ అధికారులతో వాదన

ఏడాది పొడవునా సిల్టు తొలగించకపోవడంతో అనుబంధ డ్రెయిన్ల నుంచి వచ్చిన ఇసుక, వ్యర్థాలతో ప్రధాన డ్రెయిన్లు పూర్తిగా నిత్యం నిండి ఉంటాయి. అవి కంటికి కనిపించవు. అడపాదడపా సిల్టు తీయాలంటే కాంక్రీట్ శ్లాబులు తొలగించాల్సి వస్తోంది. అక్రమంగా శ్లాబులు ఏర్పాటు చేయడమేగాక షాపుల యజమానులు మున్సిపల్ అధికారులతో వాదనకు దిగుతున్నారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి కాంక్రీట్ వేయించామనే దబాయింపులు పట్టణంలో కొనసాగుతున్నాయి. వీటికి తోడు ప్రజాప్రతినిధుల పలుకుబడులు, బంధుప్రీతి వీటిని తొలగించే విషయంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇటీవల ఒక గంట వర్షం కురిస్తే ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇందుకు కారణం వర్షం నీరు డ్రెయిన్లలోకి వెళ్లకపోవడం, వెళ్లిన నీరు ముందుకు ప్రవహించకపోవడమే. ఇప్పటికైనా దీనిని సరిచేసి సక్రమంగా మురుగునీరు ప్రవహించేలా అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

చిన్న డ్రెయిన్లను కూడా పూడ్చేస్తున్నారు



గతంలో ప్రతిరోజూ ఇళ్ల ముందు చిన్న డ్రెయిన్లలో మున్సిపల్ కార్మికులు చెత్త, సిల్టు పారలతో తొలగించేవారు. ఆ ప్రక్రియ ఇప్పుడు కనిపించడం లేదు. అందుకు కారణం ఇళ్ల ముందు ఉన్న డ్రెయిన్లను నాపరాళ్లు, కాంక్రీట్ శ్లాబుతో మూసేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది పనిచేసే అవకాశం లేదు. దీంతో నిత్యం దోమలు పెరుగుతూనే ఉన్నాయి.

– కంతేటి హరిబాబు, స్థానికుడు

అధికారులదే లోపం



చాలా కాలంగా ఈ డ్రెయిన్లు మూసే కార్యక్రమం జరుగుతూ వస్తోంది. గతంలో ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారు. మా విన్నపాలు పట్టించుకోలేదు. రోజురోజుకూ డ్రెయిన్ల ఆక్రమణ విశ్వరూపం దాల్చింది. గతంలో షాపుల మధ్య కొంతైనా ఖాళీ ఉండేది. ఇప్పుడు చాలా దూరం కాంక్రీట్ చేసేశారు. తక్షణమే చర్యలు చేపట్టాలి.

– మహ్మద్ తెహర్ బాషా, స్థానికుడు

కచ్చితంగా చర్యలు తీసుకుంటాం



డ్రెయిన్లపై శ్లాబులు నిర్మించడం చట్టరీత్యా నేరం. మా సిబ్బంది నిర్లక్ష్యం కూడా ఇందుకు కారణం అయి ఉండవచ్చు. శ్లాబులు నిర్మాణ సమయంలోనే ఆపాల్సి ఉంది. తక్షణమే చర్యలు తీసుకుంటాం. తరచూ మురుగునీరు పారేలా చర్యలు చేపట్టడంలో భాగంగా శ్లాబుల స్థానంలో ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీచేసి, అమలు చేస్తాం.

– బి. శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్

కొనసాగుతున్న ప్రజాపోరు

గుడివాడ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వివరిస్తూ ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఊహించని రీతిలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. వాటిని వెంటనే నియంత్రించాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు నిరసనగా ఈ నెల 14వ తేదీన ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి.రజిని, సీపీఎం నాయకులు ఎల్.సురేంద్ర, ఎ. విజయకుమార్, వెంకటేశ్వర్లు, మోహన్ పాల్గొన్నారు.

నేడు, రేపు ప్రణాళికల తయారీపై శిక్షణ

పమిడిముక్కల: పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రణాళికలు తయారు చేయడంపై మండల స్థాయిలో బుధ, గురువారాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులకు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల వెలుగు ఆర్గనైజర్లకు, గురువారం మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు(గ్రేడ్1–5), ఎంపీడీఓ, ఈఓఆర్డీ, డిజిటల్ అసిస్టెంట్లు, మండల వెలుగు ఆర్గనైజర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఆటల పోటీలు ప్రారంభం

గుడ్లవల్లేరు: మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాల బాలికలకు మండల స్థాయి ఆటల పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ పోటీలను వీక్యూబ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నామని ఎంఈఓలు జి.గోపాలరావు, జగన్ మోహనరావు తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పోటీలను రెండు రోజుల పాటు నిర్వహించి, గురువారం బహుమతుల ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది, సీఆర్ఎంటీలు మాధవరావు, పరమేశ్వరరావు, నాగరాజు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

గుడివాడ టౌన్: 36వ ఏపీ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కేటింగ్ రోటర్ హాకి చాంపియన్‌షిప్–2024 పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ ను ప్రదర్శించి పతకాలు సాధించారని గౌతమ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ పి.లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. మంగళవారం విజేతలను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు మంగళగిరిలో జరిగిన పోటీల్లో కేడెట్ విభాగంలో జి. అశ్రీత్, జె. సమిత్ బ్రాంజ్ పతకం, మిక్సెడ్ విభాగంలో జె.సమిత్ సిల్వర్, బాలికల విభాగం కేడెట్ విభాగంలో దివిష, కారుణ్య, వన్షిక బంగారు పతకం, మిక్సెడ్ విభాగంలో దివిష, కారుణ్యలు వెండి పతకం, సబ్ జూనియర్ విభాగంలో జె. జాహ్నవి రజిత, జూనియర్ విభాగంలో ఐ నిఖిల వెండి పతకం, జూనియర్ బాలుర విభాగంలో కె.భాను ప్రణవ్ బ్రాంజ్ పతకం సాధించినట్లు తెలిపారు.



విజేతలైన విద్యార్థులతో ప్రిన్సిపాల్స్

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న టీడీపీ నేత పట్టివేత

టీడీపీ నేతను తప్పించి మరో వ్యక్తిపై కేసు నమోదు చేసిన అధికారులు



ఎల్ఎన్‌పురం గ్రామంలో అధికారులు దాడి చేసిన బెల్టుషాపు

గుడివాడరూరల్: మద్యం అక్రమంగా విక్రయిస్తూ నందివాడ టీడీపీ మండల అధ్యక్షుడు అడ్డంగా దొరికిపోయాడు. ఈఎస్‌టీఎఫ్ మచిలీపట్నం టీమ్‌లతో కలిసి నందివాడ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు ఇలపర్రు శివారు లక్ష్మీనరసింహపురం గ్రామంలో బెల్టుషాపులపై సోమవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడిలో సాక్ష్యాత్తూ టీడీపీ మండల అధ్యక్షుడు మద్యం విక్రయిస్తూ పట్టుబడ్డాడు. అధికారులు సదరు టీడీపీ నేతను తప్పించి వేరే వ్యక్తిని అరెస్ట్ చేశారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. మండలంలోని ఇలపర్రు శివారు లక్ష్మీనరసింహపురం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు బెల్టుషాపు నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి మద్యం విక్రయిస్తూ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. పార్టీ పరువు పోతుందని విషయం బయటకు పొక్కకుండా అధికారులు, నాయకులు పైరవీలు చేసి వేరే వ్యక్తిని అరెస్ట్ చేశారని తెలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అసలు నిందితులను శిక్షించి, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ ఆశాలతను సాక్షి వివరణ కోరగా అక్రమంగా ఏర్పాటు చేసిన బెల్టుషాపుపై దాడి చేసి 18 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యం విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మద్యం అమ్ముతున్న అన్నేపు చినరాయుడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మహిళల రక్షణకు శక్తి టీములు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ సుభాకర్

మొవ్వ: జిల్లాలో మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా శక్తి టీములను ఏర్పాటు చేశామని పామర్రు సీఐ వి.సుభాకర్ పేర్కొన్నారు. మంగళవారం మొవ్వ క్షేత్రయ్య జూనియర్ ప్రభుత్వ కళాశాల్లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి వారి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి పట్ల అందరూ చైతన్యవంతులు కావాలని విద్యార్థులకు సూచించారు. కూచిపూడి ఎస్ఐ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన శిక్షలు

గుడివాడరూరల్: బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన శిక్షలు తప్పవని గుడివాడ టూటౌన్ ఎస్ఐ జాస్మిన్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్‌పీఎస్ జూనియర్ కళాశాల్లో జిల్లా ఎస్పీ గంగాధరరావు ఆదేశాల మేరకు టూటౌన్ సీఐ సీహెచ్ నాగప్రసాద్ పర్యవేక్షణలో ఎస్ఐ జాస్మిన్ విద్యార్థినులకు గుడ్ టచ్–బ్యాడ్ టచ్, డయల్ 112, సోషల్ మీడియా, ఇన్‌స్ట్రాగామ్, ఫేస్‌బుక్, బాల్య వివాహాలపై మంగళవారం అవగాహన కల్పించారు. మహిళా కానిస్టేబుల్ స్వర్ణలత, హోంగార్డు రాజకుమారి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

గుడ్లవల్లేరు: విద్యార్థినులపై ఎలాంటి నేరాలు జరగకుండా ఉండేందుకు మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని శక్తి టీమ్‌ను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు గుడ్లవల్లేరు ఎస్ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ తెలిపారు. గుడ్లవల్లేరులోని విద్యాసంస్థల్లోని విద్యార్థినులకు రక్షణగా తమ మహిళా పోలీసులతో ఏర్పాటు చేసిన శక్తి టీమ్ రక్షణగా ఉంటుందన్నారు.

గోవుల అందాల పోటీలు



గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు శ్రీ రుక్మిణీ సత్యాభామా సమేత వేణుగోపాల స్వామివారి ఆలయ ప్రాంగణంలో స్థానిక నెహ్రూ పశువుల సంత, గ్రామాభివృద్ధి సంఘం కార్తిక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం గోవులకు అందాల పోటీలను నిర్వహించారు. దూడలు, గోవులకు నిర్వహించిన అందాల పోటీలు, పాల పోటీల్లో గెలుపొందిన పాడి రైతులకు వెటర్నరీ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె. చిననరసింహులు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. మహిళలు గోపూజలు చేపట్టారు. శ్రీకృష్ణుడికి వేద మంత్రోచ్చరణ నడుమ ప్రత్యేక పూజలను గద్దె సోమరాజు దంపతులు చేపట్టారు. సంత కమిటీ అధ్యక్షుడు వల్లభనేని సుబ్బారావు ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులకు రోజ్‌మిల్క్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెటర్నరీ డీడీ డాక్టర్ సి.శ్రీనివాస్, ఏడీ డాక్టర్ ఎ.లక్ష్మీనారాయణ, సంత కమిటీ కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, సభ్యులు పొట్లూరి రవి, పోలవరపు వెంకట్రావు, వల్లభనేని పెదబాబు, వైద్యాధికారులు డాక్టర్ వి.హనుమంతరావు, డాక్టర్ జె.చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రాధాకృష్ణుల కల్యాణం



ముదినేపల్లి రూరల్: వణుదుర్రు సద్గురు రాధాకృష్ణ ఆశ్రమంలో రాధాకృష్ణుల కల్యాణోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ ఆశ్రమంలో అర్ధచాతుర్మాస్య కార్యక్రమంలో భాగంగా కార్తిక దామోదర వ్రతాన్ని నిర్వహించిన అనంతరం కల్యాణం చేయించారు. ఆశ్రమ సంస్థాపకులు పురోషోత్తమానందగిరి, సేవకురాలు ధనలక్ష్మి ఆధ్వర్యంలో కల్యాణోత్సవం నిర్వహించారు. ఆశ్రమ ట్రస్టు ఉపాధ్యక్షుడు మల్లికార్జునరావు, సభ్యులు సరస్వతమ్మ, శేషగిరిరావు పర్యవేక్షించారు.

పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా విధులు

గుడివాడ టౌన్: పట్టణంలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా కార్మికులు శ్రద్ధగా విధులు నిర్వహించాలని అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని ఆరు వార్డుల్లో మంగళవారం గ్యాంగ్ వర్క్ నిర్వహించారు.

సంక్షిప్త వార్తలు

మండవల్లిలో వర్షం

మండవల్లి: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వర్షం కురిసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి అల్పపీడనంగా మారే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో 13, 14వ తేదీల్లో కోస్తా ఆంధ్ర ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఆలయాల్లో కార్తిక పూజలు

మండవల్లి: శివాలయాల్లో ఆలయాల్లో మంగళవారం కార్తిక పూజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కానుకొల్లు, లింగాల, పెరికెగూడెం, అయ్యవారి రుద్రవరం, భైరవపట్నం, శోభనాద్రిపురం, అప్పాపురం, లోకుమూడి విశ్వేశ్వరస్వామి ఆలయాల్లో, మండవల్లి భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.

కార్తిక దీపోత్సవం

మండవల్లి: మండవల్లిలో కొలువై ఉన్న దత్త పరంపర షిర్డీసాయిబాబా మందిరంలో కార్తిక మాసం పురస్కరించుకుని ప్రబోధిని ఏకాదశి సందర్భంగా దీపోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు గుడివాడ చిట్టిబాబు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

గుడివాడరూరల్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ ఎన్.చంటిబాబు పేర్కొన్నారు. మండలంలోని మల్లాయపాలెం అడ్డరోడ్డు సమీపంలో మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ఎస్ఐ చంటిబాబు మాట్లాడుతూ వాహనదారులు పోలీసుల నిబంధనలు పాటించి తమకు సహకరించాలని కోరారు.

ఘనంగా కుంతీదేవి పండగ

గుడ్లవల్లేరు: స్థానిక నీలకంఠేశ్వరపురంలో కుంతీదేవి పండగను మంగళవాం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ఊరేగించి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

అధికారులకు రైతుల సమస్యల విన్నపం

గుడ్లవల్లేరు: రెవెన్యూ సర్వే అధికారులకు రైతుల నుంచి సమస్యల విన్నపాలు వెల్లువెత్తాయి. మండలంలోని వడ్లమన్నాడులో మంగళవారం నిర్వహించిన రీసర్వే గ్రామసభలో రైతుల నుంచి ఆరు వినతులను అధికారులు అందుకున్నారు. మండల సర్వేయర్ ప ర్వీన్ సుల్తానా, రీసర్వే డీటీ రత్నకుమారి, సర్పంచ్ కె.జ్యోతి, ఉప సర్పంచ్ రాంబాబు పాల్గొన్నారు.

ఓటర్లపై అభ్యంతరాలను స్వీకరించాం

గుడ్లవల్లేరు: మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం అభ్యంతరాలను స్వీకరించినట్లు తహసీల్దార్ బి.లోకరాజు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితా ముసాయిదాను ఇప్పటకే ప్రదర్శించామన్నారు. బుధవారం కూడా అభ్యంతరాలను స్వీకరించి జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. వీఆర్వోలు శాయన ప్రకాష్, వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

పెదపారుపూడి: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూప కల్పనలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం 2025–26 జీడీడీపీ అచరణ ప్రణాళికపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రణాళిక తయారీలో ఆర్థిక సంఘ నిధులకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలు అనుసరించి పనులు ప్రతిపాదించాలన్నారు. ఎంపీడీఓ సీతామహాలక్ష్మి, ఈఓపీఆర్డీ వంగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

కైకలూరు: గ్రామాల్లో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కైకలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సీఐ రమేష్ హెచ్చరించారు. నియోజకవర్గంలో ముదినేపల్లి, మండవల్లి, కలిదిండి మండలాల్లోని పలు ప్రాంతాల్లో సిబ్బంది మంగళవారం దాడులు చేశారు. కైకలూరు మండలం వింజరం, పెదకొట్టాడలో తనిఖీలు నిర్వహించారు. బెల్టు దుకాణాలు నిర్వహించిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 35 మద్యం సీసాలను స్వాధీనం చేసున్నట్టు సీఐ తెలిపారు. నిందితులపై కేసులు నమోదు చేశామన్నారు. దాడుల్లో ఎస్ఐలు ఆదినారాయణ, ఆలీం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించారా?

పెదపారుపూడి: గ్రామంలో రోడ్ల నిర్మాణ పనులకు ప్రొటోకాల్ ప్రకారం సర్పంచ్‌ను పిలువకుండా పనులు ఎలా ప్రారంభిస్తారని వానపాముల సర్పంచ్ పాతూరి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వానపాముల గ్రామంలో ఎస్సీ ఏరియాలో రెండు రోడ్లకు నిర్మాణ పనుల ప్రారంభానికి సర్పంచ్‌ను పిలువలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి మండల అధికారులు ప్రొటోకాల్ పాటించేలా చూడాలని కోరారు.

వెంకట గురుమూర్తికి సత్కారం

పమిడిముక్కల: ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన వీరంకి వెంకట గురుమూర్తిని మండలంలోని హనుమంతపురం గ్రామానికి చెందిన లింగమనేని యూత్ సభ్యులు మంగళవారం అభినందించారు. మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబూరావు ఆధ్వర్యంలో గురుమూర్తిని సత్కరించారు. కార్యక్రమంలో బాబీ, శివరామకృష్ణ, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

క్రమశిక్షణ చర్యలు తీసుకోండి



పమిడిముక్కల: ఫత్తేలంక మసీదు మాన్యం భూములను రెవెన్యూ రికార్డుల్లో రైతుల పేర్లతో నమోదు చేసిన వీఆర్వోలు, సర్వేయర్లు, తహసీల్దార్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ కోరారు. ఫత్తేలంకలో మంగళవారం జరిగిన రీసర్వే గ్రామసభలో రీసర్వే డీటీ యేసుపాదం, తహసీల్దార్ నవీన్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసి, సమస్యను వివరించారు. రెవెన్యూ, సర్వే అధికారులు అవినీతికి పాల్పడి రైతుల పేర్లు నమోదు చేసి, పట్టాదారు పుస్తకాలు మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



మొవ్వ: స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో 92మంది విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన దుప్పట్లను మంగళవారం హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఏ శామ్యూల్ పంపిణీ చేశారు. అదేవిధంగా ఆ హాస్టల్ వాచ్‌మన్ ఏ గోవర్ధనరావు సోదరుడు పి.దినేష్ విద్యార్థుల సౌకర్యార్థం ఏడు ఫ్యాన్లు, నాలుగు కుర్చీలను వితరణగా అందజేశారు. హాస్టల్ వర్కర్లు పెదపూడి కిషోర్, మోహనరావు పాల్గొన్నారు.

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామికి మంగళవారం అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి పుట్టలో పాలుపోసి పూజలు చేశారు.

మురుగుపోయే మార్గమేదీ?

గుడివాడ పట్టణంలోని ప్రధాన డ్రెయిన్లను వ్యాపారులు, గృహ యజమానులు శ్లాబులతో నింపేశారు. కాంక్రీట్ వేసి మరీ ర్యాంపులు బిగించేశారు. నిత్యం మురుగునీటి పారుదలను పర్యవేక్షించాల్సిన పారిశుద్ధ్య కార్మికులు, శానిటరీ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

- డ్రెయినేజీలపై శ్లాబులు, అక్రమ నిర్మాణాలు
- వర్షంవస్తే నీరంతా రోడ్లపైనే





కాంక్రీట్‌తో కప్పేసిన డ్రెయిన్ (ఇన్‌సెట్) డ్రెయిన్లు మూసివేయడంతో రోడ్డుపైనే మురుగునీరు

గుడివాడ టౌన్: పట్టణంలోని ప్రధాన డ్రెయిన్లు కలిగిన ఏలూరు రోడ్, మెయిన్‌రోడ్, బంటుమిల్లి రోడ్, బస్టాండ్ రోడ్‌లో సిల్టు తొలగించడం నామమాత్రంగానే కొనసాగుతుంది. దీనికి కారణం షాపుల ముందు పూర్తిగా ర్యాంపులతో పూడ్చివేయడమే. మున్సిపల్ అధికారులు కంటి తుడుపు కార్యక్రమంగా ఏడాదికి ఒకసారి ప్రధాన డ్రెయిన్లలో సిల్టు తొలగింపు కార్యక్రమం చేపడుతున్నారు. ఇందుకోసం రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు.

మున్సిపల్ అధికారులతో వాదన

ఏడాది పొడవునా సిల్టు తొలగించకపోవడంతో అనుబంధ డ్రెయిన్ల నుంచి వచ్చిన ఇసుక, వ్యర్థాలతో ప్రధాన డ్రెయిన్లు పూర్తిగా నిత్యం నిండి ఉంటాయి. అవి కంటికి కనిపించవు. అడపాదడపా సిల్టు తీయాలంటే కాంక్రీట్ శ్లాబులు తొలగించాల్సి వస్తోంది. అక్రమంగా శ్లాబులు ఏర్పాటు చేయడమేగాక షాపుల యజమానులు మున్సిపల్ అధికారులతో వాదనకు దిగుతున్నారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి కాంక్రీట్ వేయించామనే దబాయింపులు పట్టణంలో కొనసాగుతున్నాయి. వీటికి తోడు ప్రజాప్రతినిధుల పలుకుబడులు, బంధుప్రీతి వీటిని తొలగించే విషయంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇటీవల ఒక గంట వర్షం కురిస్తే ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇందుకు కారణం వర్షం నీరు డ్రెయిన్లలోకి వెళ్లకపోవడం, వెళ్లిన నీరు ముందుకు ప్రవహించకపోవడమే. ఇప్పటికైనా దీనిని సరిచేసి సక్రమంగా మురుగునీరు ప్రవహించేలా అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

చిన్న డ్రెయిన్లను కూడా పూడ్చేస్తున్నారు



గతంలో ప్రతిరోజూ ఇళ్ల ముందు చిన్న డ్రెయిన్లలో మున్సిపల్ కార్మికులు చెత్త, సిల్టు పారలతో తొలగించేవారు. ఆ ప్రక్రియ ఇప్పుడు కనిపించడం లేదు. అందుకు కారణం ఇళ్ల ముందు ఉన్న డ్రెయిన్లను నాపరాళ్లు, కాంక్రీట్ శ్లాబుతో మూసేస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది పనిచేసే అవకాశం లేదు. దీంతో నిత్యం దోమలు పెరుగుతూనే ఉన్నాయి.

– కంతేటి హరిబాబు, స్థానికుడు

అధికారులదే లోపం



చాలా కాలంగా ఈ డ్రెయిన్లు మూసే కార్యక్రమం జరుగుతూ వస్తోంది. గతంలో ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారు. మా విన్నపాలు పట్టించుకోలేదు. రోజురోజుకూ డ్రెయిన్ల ఆక్రమణ వికృతరూపం దాల్చింది. గతంలో షాపుల మధ్య కొంతైనా ఖాళీ ఉండేది. ఇప్పుడు చాలా దూరం కాంక్రీట్ చేసేశారు. తక్షణమే చర్యలు చేపట్టాలి.

– మహ్మద్ తెహర్ బాషా, స్థానికుడు

కచ్చితంగా చర్యలు తీసుకుంటాం



డ్రెయిన్లపై శ్లాబులు నిర్మించడం చట్టరీత్యా నేరం. మా సిబ్బంది నిర్లక్ష్యం కూడా ఇందుకు కారణం అయి ఉండవచ్చు. శ్లాబులు నిర్మాణ సమయంలోనే ఆపాల్సి ఉంది. తక్షణమే చర్యలు తీసుకుంటాం. తరచూ మురుగునీరు పారేలా చర్యలు చేపట్టడంలో భాగంగా శ్లాబుల స్థానంలో ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీచేసి, అమలు చేస్తాం.

– బి. శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్

కొనసాగుతున్న ప్రజాపోరు

గుడివాడ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వివరిస్తూ ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఊహించని రీతిలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. వాటిని వెంటనే నియంత్రించాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు నిరసనగా ఈ నెల 14వ తేదీన ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి.రజిని, సీపీఎం నాయకులు ఎల్.సురేంద్ర, ఎ. విజయకుమార్, వెంకటేశ్వర్లు, మోహన్ పాల్గొన్నారు.

నేడు, రేపు ప్రణాళికల తయారీపై శిక్షణ

పమిడిముక్కల: పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రణాళికలు తయారు చేయడంపై మండల స్థాయిలో బుధ, గురువారాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులకు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల వెలుగు ఆర్గనైజర్లకు, గురువారం మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు(గ్రేడ్1–5), ఎంపీడీఓ, ఈఓఆర్డీ, డిజిటల్ అసిస్టెంట్లు, మండల వెలుగు ఆర్గనైజర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఆటల పోటీలు ప్రారంభం



గుడ్లవల్లేరు: మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాల బాలికలకు మండల స్థాయి ఆటల పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ పోటీలను వీక్యూబ్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నామని ఎంఈఓలు జి.గోపాలరావు, జగన్‌మోహనరావు తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పోటీలను రెండు రోజుల పాటు నిర్వహించి, గురువారం బహుమతుల ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది, సీఆర్‌ఎంటీలు మాధవరావు, పరమేశ్వరరావు, నాగరాజు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

పంట కోతకు వచ్చిన తరుణంలో మందులు వాడొద్దు



గుడివాడరూరల్: వరి పంట కోతకు వచ్చిన తరుణంలో పంటపై ఎటువంటి ఎరువులు, పురుగు మందులు వాడవద్దని వ్యవసాయశాఖ సీనియర్ సైంటిస్ట్ యు.విజయభాస్కరరెడ్డి రైతులకు సూచించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం లింగవరం, వలివర్తిపాడు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొలుత ఆయా గ్రామాల్లోని వరికోతకు సిద్ధమైన పంట పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏఓ అనంతలక్ష్మి, ఏఈఓ వి.అనిత తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా విధులు



కార్మికులకు సూచనలు ఇస్తున్న అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు

గుడివాడ టౌన్: పట్టణంలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా కార్మికులు శ్రద్ధగా విధులు నిర్వహించాలని అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని ఆరు వార్డుల్లో మంగళవారం గ్యాంగ్ వర్క్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ వార్డులకు సంబంధించిన ఖాళీ స్థలాల్లో చెట్లు తొలగించడం, రోడ్లకు ఇరువైపులా శుభ్రం చేయడం వర్క్‌లో భాగం అన్నారు.

గౌతమ్ విద్యార్థుల ప్రతిభ




విజేతలైన విద్యార్థులతో ప్రిన్సిపాల్స్

గుడివాడ టౌన్: 36వ ఏపీ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్కేటింగ్ రోటర్ హాకీ చాంపియన్‌షిప్–2024 పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ ను ప్రదర్శించి పతకాలు సాధించారని గౌతమ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. మంగళవారం విజేతలను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు మంగళగిరిలో జరిగిన పోటీల్లో కేడెట్ విభాగంలో జి. అశ్రీత్, జె. సమిత్ బ్రాంజ్ పతకం, మిక్సెడ్ విభాగంలో జె.సమిత్ సిల్వర్, బాలికల విభాగం కేడెట్ విభాగంలో దివిష, కారుణ్య, వన్షిక బంగారు పతకం, మిక్సెడ్ విభాగంలో దివిష, కారుణ్యలు వెండి పతకం, సబ్ జూనియర్ విభాగంలో జె. జాహ్నవి రజిత, జూనియర్ విభాగంలో ఐ నిఖిల వెండి పతకం, జూనియర్ బాలుర విభాగంలో కె.భాను ప్రణవ్ బ్రాంజ్ పతకం సాధించినట్లు తెలిపారు.

బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తే లైసెన్స్ రద్దు

కైకలూరు: బెల్టు దుకాణాలకు మద్యం సరఫరా చేసినట్లు నిర్ధారణ అయితే ఆయా మద్యం దుకాణాల లైసెన్స్ రద్దు చేస్తామని ఏలూరు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఉప కమిషనర్ కె.నాగప్రభు కుమార్ హెచ్చరించారు. కైకలూరు ఎక్సైజ్ కార్యాలయంలో రికార్డులను మంగళవారం ఆయన పరిశీలించారు. నియోజకవర్గం నాలుగు మండలాల్లో కేసులు వివరాలు సీఐ రమేష్ నుంచి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదే పదే బెల్టు దుకాణాలను నిర్వహించే వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామన్నారు.

వైభవంగా రాధాకృష్ణుల కల్యాణం



ముదినేపల్లి రూరల్: వణుదుర్రు సద్గురు రాధాకృష్ణ ఆశ్రమంలో రాధాకృష్ణుల కల్యాణోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ ఆశ్రమంలో అర్ధచాతుర్మాస్య కార్యక్రమంలో భాగంగా కార్తిక దామోదర వ్రతాన్ని నిర్వహించిన అనంతరం కల్యాణం చేయించారు. ఆశ్రమ సంస్థాపకులు పురోషోత్తమానందగిరి, సేవకురాలు ధనలక్ష్మి ఆధ్వర్యంలో కల్యాణోత్సవం నిర్వహించారు. ఆశ్రమ ట్రస్టు ఉపాధ్యక్షుడు మల్లికార్జునరావు, సభ్యులు సరస్వతమ్మ, శేషగిరిరావు పర్యవేక్షించారు.

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న టీడీపీ నేత పట్టివేత

టీడీపీ నేతను తప్పించి మరో వ్యక్తిపై కేసు నమోదు చేసిన అధికారులు



ఎల్ఎన్‌పురం గ్రామంలో అధికారులు దాడి చేసిన బెల్టుషాపు

గుడివాడరూరల్: మద్యం అక్రమంగా విక్రయిస్తూ నందివాడ టీడీపీ మండల అధ్యక్షుడు అడ్డంగా దొరికిపోయాడు. ఈఎస్‌టీఎఫ్ మచిలీపట్నం టీమ్‌లతో కలిసి నందివాడ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు ఇలపర్రు శివారు లక్ష్మీనరసింహపురం గ్రామంలో బెల్టుషాపులపై సోమవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడిలో సాక్ష్యాత్తూ టీడీపీ మండల అధ్యక్షుడు మద్యం విక్రయిస్తూ పట్టుబడ్డాడు. అధికారులు సదరు టీడీపీ నేతను తప్పించి వేరే వ్యక్తిని అరెస్ట్ చేశారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. మండలంలోని ఇలపర్రు శివారు లక్ష్మీనరసింహపురం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు బెల్టుషాపు నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి మద్యం విక్రయిస్తూ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. పార్టీ పరువు పోతుందని విషయం బయటకు పొక్కకుండా అధికారులు, నాయకులు పైరవీలు చేసి వేరే వ్యక్తిని అరెస్ట్ చేశారని తెలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అసలు నిందితులను శిక్షించి, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ ఆశాలతను సాక్షి వివరణ కోరగా అక్రమంగా ఏర్పాటు చేసిన బెల్టుషాపుపై దాడి చేసి 18 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యం విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మద్యం అమ్ముతున్న అన్నేపు చినరాయుడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మహిళల రక్షణకు శక్తి టీములు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ సుభాకర్

మొవ్వ: జిల్లాలో మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా శక్తి టీములను ఏర్పాటు చేశామని పామర్రు సీఐ వి.సుభాకర్ పేర్కొన్నారు. మంగళవారం మొవ్వ క్షేత్రయ్య జూనియర్ ప్రభుత్వ కళాశాల్లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి వారి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి పట్ల అందరూ చైతన్యవంతులు కావాలని విద్యార్థులకు సూచించారు. కూచిపూడి ఎస్ఐ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అసభ్యకరంగా ప్రవరిస్తే కఠిన శిక్షలు

గుడివాడరూరల్: బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన శిక్షలు తప్పవని గుడివాడ టూటౌన్ ఎస్ఐ జాస్మిన్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్‌పీఎస్ జూనియర్ కళాశాల్లో జిల్లా ఎస్పీ గంగాధరరావు ఆదేశాల మేరకు టూటౌన్ సీఐ సీహెచ్ నాగప్రసాద్ పర్యవేక్షణలో ఎస్ఐ జాస్మిన్ విద్యార్థినులకు గుడ్ టచ్–బ్యాడ్ టచ్, డయల్ 112, సోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, బాల్య వివాహాలపై మంగళవారం అవగాహన కల్పించారు. మహిళా కానిస్టేబుల్ స్వర్ణలత, హోంగార్డు రాజకుమారి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

గుడ్లవల్లేరు: విద్యార్థినులపై ఎలాంటి నేరాలు జరగకుండా ఉండేందుకు మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని శక్తి టీమ్‌ను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు గుడ్లవల్లేరు ఎస్ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ తెలిపారు. గుడ్లవల్లేరులోని విద్యాసంస్థల్లోని విద్యార్థినులకు రక్షణగా తమ మహిళా పోలీసులతో ఏర్పాటు చేసిన శక్తి టీమ్ రక్షణగా ఉంటుందన్నారు.

గోవుల అందాల పోటీలు



వెటర్నరీ డీడీ డాక్టర్ సి.శ్రీనివాస్, ఏడీ డాక్టర్ ఎ.లక్ష్మీనారాయణ, సంత కమిటీ కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, సభ్యులు పొట్లూరి రవి, పోలవరపు వెంకట్రావు, వల్లభనేని పెదబాబు, వైద్యాధికారులు డాక్టర్ వి.హనుమంతరావు, డాక్టర్ జె.చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు శ్రీ రుక్మిణీ సత్యాభామా సమేత వేణుగోపాల స్వామివారి ఆలయ ప్రాంగణంలో స్థానిక నెహ్రూ పశువుల సంత, గ్రామాభివృద్ధి సంఘం కార్తిక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం గోవులకు అందాల పోటీలను నిర్వహించారు. దూడలు, గోవులకు నిర్వహించిన అందాల పోటీలు, పాల పోటీల్లో గెలుపొందిన పాడి రైతులకు వెటర్నరీ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె. చిననరసింహులు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. మహిళలు గోపూజలు చేపట్టారు. శ్రీకృష్ణుడికి వేద మంత్రోచ్ఛరణ నడుమ ప్రత్యేక పూజలను గద్దె సోమరాజు దంపతులు చేపట్టారు. సంత కమిటీ అధ్యక్షుడు వల్లభనేని సుబ్బారావు ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులకు రోజ్‌మిల్క్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో

సంక్షిప్త వార్తలు

మండవల్లిలో వర్షం

మండవల్లి: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వర్షం కురిసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి అల్పపీడనంగా మారే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో 13, 14వ తేదీల్లో కోస్తా ఆంధ్ర ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఆలయాల్లో కార్తిక పూజలు

మండవల్లి: శివాలయాల్లో ఆలయాల్లో మంగళవారం కార్తిక పూజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కానుకొల్లు, లింగాల, పెరికెగూడెం, అయ్యవారి రుద్రవరం, భైరవపట్నం, శోభనాద్రిపురం, అప్పాపురం, లోకుమూడి విశ్వేశ్వరస్వామి ఆలయాల్లో, మండవల్లి భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.

కార్తిక దీపోత్సవం

మండవల్లి: మండవల్లిలో కొలువై ఉన్న దత్త పరంపర షిర్డీసాయిబాబా మందిరంలో కార్తిక మాసం పురస్కరించుకుని ప్రబోధిని ఏకాదశి సందర్భంగా దీపోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు గుడివాడ చిట్టిబాబు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

గుడివాడరూరల్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ ఎన్.చంటిబాబు పేర్కొన్నారు. మండలంలోని మల్లాయపాలెం అడ్డరోడ్డు సమీపంలో మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. ఎస్ఐ చంటిబాబు మాట్లాడుతూ వాహనదారులు పోలీసుల నిబంధనలు పాటించి తమకు సహకరించాలని కోరారు.

ఘనంగా కుంతీదేవి పండగ

గుడ్లవల్లేరు: స్థానిక నీలకంఠేశ్వరపురంలో కుంతీదేవి పండగను మంగళవాం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ఊరేగించి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

అధికారులకు రైతుల సమస్యల విన్నపం

గుడ్లవల్లేరు: రెవెన్యూ సర్వే అధికారులకు రైతుల నుంచి సమస్యల విన్నపాలు వెల్లువెత్తాయి. మండలంలోని వడ్లమన్నాడులో మంగళవారం నిర్వహించిన రీసర్వే గ్రామసభలో రైతుల నుంచి ఆరు వినతులను అధికారులు అందుకున్నారు. మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, రీసర్వే డీటీ రత్నకుమారి, సర్పంచ్ కె.జ్యోతి, ఉప సర్పంచ్ రాంబాబు పాల్గొన్నారు.

ఓటర్లపై అభ్యంతరాలను స్వీకరించాం

గుడ్లవల్లేరు: మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం అభ్యంతరాలను స్వీకరించినట్లు తహసీల్దార్ బి.లోకరాజు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితా ముసాయిదాను ఇప్పటికే ప్రదర్శించామన్నారు. బుధవారం కూడా అభ్యంతరాలను స్వీకరించి జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. వీఆర్వోలు శాయన ప్రకాష్, వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

పెదపారుపూడి: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూప కల్పనలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం 2025–26 జీడీడీపీ ఆచరణ ప్రణాళికపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రణాళిక తయారీలో ఆర్థిక సంఘ నిధులకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలు అనుసరించి పనులు ప్రతిపాదించాలన్నారు. ఎంపీడీఓ సీతామహాలక్ష్మి, ఈఓపీఆర్డీ వంగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

కైకలూరు: గ్రామాల్లో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కైకలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సీఐ రమేష్ హెచ్చరించారు. నియోజకవర్గంలో ముదినేపల్లి, మండవల్లి, కలిదిండి మండలాల్లోని పలు ప్రాంతాల్లో సిబ్బంది మంగళవారం దాడులు చేశారు. కైకలూరు మండలం వింజరం, పెదకొట్టాడలో తనిఖీలు నిర్వహించారు. బెల్టు దుకాణాలు నిర్వహించిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి 35 మద్యం సీసాలను స్వాధీనం చేసున్నట్టు సీఐ తెలిపారు. నిందితులపై కేసులు నమోదు చేశామన్నారు. దాడుల్లో ఎస్ఐలు ఆదినారాయణ, అలీం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించారా?

పెదపారుపూడి: గ్రామంలో రోడ్ల నిర్మాణ పనులకు ప్రొటోకాల్ ప్రకారం సర్పంచ్‌ను పిలువకుండా పనులు ఎలా ప్రారంభిస్తారని వానపాముల సర్పంచ్ పాతూరి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వానపాముల గ్రామంలో ఎస్సీ ఏరియాలో రెండు రోడ్లకు నిర్మాణ పనుల ప్రారంభానికి సర్పంచ్‌ను పిలువలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి మండల అధికారులు ప్రొటోకాల్ పాటించేలా చూడాలని కోరారు.

వెంకట గురుమూర్తికి సత్కారం

పమిడిముక్కల: ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన వీరంకి వెంకట గురుమూర్తిని మండలంలోని హనుమంతపురం గ్రామానికి చెందిన లింగమనేని యూత్ సభ్యులు మంగళవారం అభినందించారు. మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబూరావు ఆధ్వర్యంలో గురుమూర్తిని సత్కరించారు. కార్యక్రమంలో బాబీ, శివరామకృష్ణ, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపు ఏర్పాటు

ముదినేపల్లి రూరల్: స్థానిక మసీదు బజారులోని పోలరాజు కాలువగట్టుపై చేతిపంపును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈగట్టుపై గుడిసెల్లో నివసిస్తున్న పేదలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిని గుర్తించిన మండల కో–ఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాభక్షు, ముస్లిం సోదరులు అఫీసాబ్, షేక్ బాషా, షేక్ ముజీబ్, నాని సొంత నిధులతో చేతి పంపును ఏర్పాటు చేశారు.